www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ఆనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# అత్యాధునిక వైద్యంలో నారాయణ హెల్త్ గొప్ప మైలురాయి




**అనంతపురం,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** బెంగుళూరు ప్రధాన కార్యాలయంగా డాక్టర్ దేవి ప్రసాద్ శెట్టిచే స్థాపితమైన నారాయణ హెల్త్ ప్రపంచ ఆరోగ్య సంరక్షణా రంగంలో ఒక పేరొందిన వైద్యశాలగా ప్రసిద్ధమైనదని డాక్టర్ అభినందన్ ఎస్.పునిత్, డాక్టర్ శశిధర్ బీకే మాట్లాడుతూ.. అత్యాధునిక వైద్య విధానాలతో 10వేలకు పైగా ఆర్థోపెడిక్, వెన్నెముక శస్త్రచికిత్సలను దిగ్విజయంగా నిర్వహించి గొప్ప మైలురాయిని సాధించిందన్నారు. ఇది నారాయణ హెల్త్ వైద్య సామర్థ్యతలను మరింత బలోపేతం చేసిందని, నారాయణ హెల్త్ 1,000కు పైగా రోబోటిక్ కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలతోపాటు 10వేలు సంక్లిష్టమైన ఆర్థోపెడిక్, వెన్నెముక చికిత్సలను విజయవంతంగా నిర్వహించి ఈ రంగంలో చికిత్సలకు కేంద్ర బిందువుగా మారిందని తెలియజేశారు. ఆధునికమైన నాణ్యత కలిగిన ఆరోగ్యసంరక్షణను అందరికి అందుబాటులోనికి తీసుకురావటం తమ లక్ష్యమన్నారు. రోబోటిక్ వంటి అత్యాధునిక సాంకేతికతలతో, నిపుణులైన వైద్యసిబ్బంది సహకారంతో మేము నిర్వహిస్తున్న వైద్యవిధానాలు ఈ మైలురాయి సాధనకు నిదర్శనమన్నారు. రోబోటిక్ సహాయక శస్త్రచికిత్సలు అత్యంత క్లిష్టమైన కేసులలో పేషంట్లు త్వరితంగా కోలుకోవటానికి, మెరుగైన దీర్ఘకాలిక ఫలితాల సాధనకు వీలు కల్పిస్తుందన్నారు. నారాయణ హెల్త్ ఈ మైలురాయి సాధించిన సందర్భంగా విజయవంతంగా ఇటీవల నిర్వహించిన మోకాలి ఆర్థరైటిస్, అరుదైన వెన్నెముక కణితికి సంబంధించిన క్లిష్టమైన రెండు కేసులు గురించి వివరించారు. అందులో ఆరు నెలలుగా తీవ్రమైన మోకాలు నొప్పితో బాధపడుతున్న 69 సంవత్సరాల ఏపీ చంద్రప్ప కేసు ఒకటి. చంద్రప్ప నడవలేక పోయేవారు, ఇది అతని జీవనసరళి పైన తీవ్రప్రభావం చూపింది. అతన్ని పరీక్షించిన నారాయణ హెల్త్ వైద్య బృందం ఎడమ మోకాలిలో ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్నట్లు గుర్తించారు. డాక్టర్ అభినందన్ ఎస్. పునిత్ సారధ్యంలో ఆర్థోపెడిక్ బృందం పూర్తి మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స జరిగిన రోజునే రోగి నడవగలిగారు, క్రమంగా కోలుకుని, మెరుగైన స్థితిలో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారు.

## పదవ తరగతి మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** పదవ తరగతి మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న కేఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి మూల్యాంకనంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి మూల్యాంకనం ఎలా జరుగుతోంది, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, రోజు ఎన్ని సబ్జెక్టులు ఇస్తారు, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు లేకుండా పదవ తరగతి మూల్యాంకనం సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రసాద్ బాబు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి, శిశువు మరణాలు జరగకూడదు: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**పుట్టపర్తి,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** "జన్మనిస్తూ ఏ తల్లి,ఏ శిశువు మరణించకూడదు" అనే లక్ష్యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు సమాజానికి ముప్పని, వీటి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. క్యాన్సర్ నివారణలో భాగంగా 14--15 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇవ్వాలని స్పష్టం చేశారు.వైద్యులు రోగులకు చిరునవ్వుతో సేవలందించాలని, అర్బన్ హెల్త్ సెంటర్లలో సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు ఓపి నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధి నిధులను సమర్థవంతంగా వినియోగించి సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు.అర్హత లేని ఆర్ఎంపీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించిన కలెక్టర్, నిర్దేశించిన లక్ష్యాలు సాధించని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజారోగ్యంపై రాజీ ఉండదని, ప్రతి ఉద్యోగి బాధ్యతగా పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## పామిడిలో సినిమా పక్కిలో దొంగ మాస్కు ధరించి చోరీ



**పామిడి,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణంలోని మైండ్ బజారులోని జి ఆర్ ఎస్ జనరల్ కిరాణా షాపులో సోమవారం రాత్రి దొంగ సినిమా చోరీకి పాల్పడ్డాడు. రెయిన్ కోటు ధరించి, ఉగ్ర నరసింహస్వామి మాస్కును ముఖమునకు ధరించి దొంగతనానికి పాల్పడినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయింది. అదే దుకాణంలో 15 రోజులుగా సరుకులు చిల్లర నాణ్యాలు చోరీకి గుడి అవుతుండగా అనుమానంతో యజమాని ఫక్రుద్దీన్ సీసీ కెమెరాలను పరిశీలించాడు సోమవారం రాత్రి దొంగ దుకాణంలో చోరీ చేస్తుండగా అక్కడికి యజమాని చేరుకున్నారు. గమనించిన దొంగ వస్తువులను మేడపై వదిలి పరారయ్యాడు. సీసీ కెమెరా ఫుటేజ్ లను స్థానిక పోలీస్ స్టేషన్లో దుకాణం యజమాని అందించి ఫిర్యాదు చేశారు. వాటిని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సిలిండర్ ల డంప్ సీజ్




**తాడిపత్రి,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** తాడిపత్రి మండల పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లను రూరల్ అప్ గ్రేడ్ పోలీసులు బుధవారం సీజ్ చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలో వెంకటామ్ పల్లి సమీపంలో కంకర ఫ్యాక్టరీ వద్ద అక్రమంగా 133 సిలిండర్ లను డంప్ చేశారన్నారు. ఇందులో ఇంటికి,వాణిజ్య అవసరాల సిలిండర్లు ఉన్నాయన్నారు. ఇంటి అవసరాలకు ఉపయోగపడే సిలిండర్లు ను కొనుగోలు చేసి, వాణిజ్య సిలిండర్లలోనికి మార్చి హోటల్స్ అమ్ముతున్నారు. ఈ సందర్భంగా రాబడిన సంచారం మేరకు దాడులు నిర్వహించి మురళి అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ఈ దాడులలో రూరల్ ఎస్ఐ కాటమయ్య, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ మల్లేష్ , ప్రత్యేక సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం మండలంలో రీ సర్వే పనులపై ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



**కళ్యాణదుర్గం,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** ఉదయం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) వసంత బాబు ఆకస్మిక తనిఖీ చేసారు ఈ రోజు కళ్యాణదుర్గం మండలంలోని చాపిరి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను ఆకస్మికంగా వసంత బాబు తనిఖీ చేశారు.ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా రీ సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, సర్వే పనుల వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామస్థులతో కూడా మాట్లాడిన ఆర్డీవో, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో మండల సర్వేయర్లు రైతులు గ్రామస్తులు సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్లమూడి కృష్ణారావు వర్ధంతి కార్యక్రమంలో పరిటాల సునీత, శ్రీరామ్

- హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సునీత
- అనంతపురంలోని తన నివాసంలో వడ్లమూడికి నివాళులర్పించిన శ్రీరామ్




**రాప్తాడు,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత పరిటాల రవీంద్ర సోదరి భర్త వడ్లమూడి కృష్ణారావు వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. హైదరాబాద్ లోని వడ్లమూడి కుటుంబ సభ్యులతో కలసి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. హైదరాబాద్ లోని ఘాట్ వద్ద ఆమె ఘనంగా నివాళులర్పించారు. ఇటు పరిటాల శ్రీరామ్ అనంతపురంలోని నివాసంలో తన మామయ్య వడ్లమూడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధం గురించి సునీత, శ్రీరామ్ గుర్తు చేసుకున్నారు. మా కుటుంబానికి ఆయన తోడుగా ఉన్నారని.. అలాంటి వ్యక్తి లేకపోవడం తమకు ఎప్పటికీ లోటుగా ఉంటుందన్నారు.

## కమిషనర్ లక్ష్మీదేవి రికార్డు స్థాయిలో పన్నుల వసూలు

10 కోట్ల 25 లక్షల రూపాయలతో ప్రభంజనం సృష్టించిన కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్,ఏప్రిల్08.అక్షర టైమ్స్:**-ప్రతినిధి గుమ్మనూరు హరి ఏడాది మార్చిలో రికార్డు స్థాయిలో పన్నుల వసూలును మున్సిపల్ కమిషన్ లక్ష్మీదేవి సాధించారు ఏకంగా 10 కోట్ల 25 లక్షల పన్నులు వసూలు కావడం ఓ ప్రభంజనం గా చెప్పవచ్చు కమిషనర్ గా ఆమె బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కేవలం మూడు నెలల్లో పన్నులు వసూలు కార్యక్రమాన్నిసాధించారు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి సారథ్యంలో సిబ్బంది మొత్తం పడిన కష్టం ఇంత అంత కాదు రికార్డులను బద్దలు కొట్టారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి కి ప్రశంసల జల్లులు ప్రజల కురిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధు వరులను ఆశీర్వదించిన గుంతకల్ నియోజవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్,ఏప్రిల్08.అక్షర టైమ్స్:**-ప్రతినిధి గుమ్మనూరు హరి ఆలూరు నియోజకవర్గం దేవనకొండ, మండలం సొసైటీ కళ్యాణ మండపం నందు శీను వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు వారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఎమ్మెల్యే జయరాం తో పాటు ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి మరియు గుమ్మనూరు శ్రీనివాసులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లైఫ్ లైన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వైసిపి నాయకులను పరామర్శించిన

వైసిపి గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి



**గుంతకల్,ఏప్రిల్08.అక్షర టైమ్స్:**-ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణంలోని లైఫ్ లైన్ హాస్పిటల్ లో నందు చికిత్స పొందుతున్న పాత కొత్త చెరువు గ్రామం వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, మరియు నల్ల దాసరి పల్లి అనిల్ కుమార్ ను మరియు వెంకటం పల్లి గ్రామం బాలుడుతో పాటు మరికొందరిని ఈరోజు లైఫ్ లైన్ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించిన వైసిపి మాజీ గుంతకల్ ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. మీకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న డాక్టర్ ని సంప్రదించి మేమున్నాము అని చెప్పి వారికి ధైర్యంగా ఉండమని చెప్పారు. అదేవిధంగా చికిత్స పొందుతున్న వారికి మొ రుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ లకు సూచించారు. వారితోపాటు వైసీపీ గుంతకల్ పట్టణం అధ్యక్షులు బి రాము, బిసి సెల్ నియోజవర్గం అధ్యక్షులు రంగనాయకులు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

- గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం
- గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి




**గుంతకల్,ఏప్రిల్08.అక్షర టైమ్స్:**-ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్లు పట్టణం ఎంపీడీవో ఆఫీస్ నందు మూడు మండలాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గుంతకల్లు నియోజకవర్గం గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఎమ్మెల్యే. మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం అయిపోవడంతో మూడు మండలాలకి స్పెషల్ ఆఫీసర్స్ ను నియమించడం జరిగింది వారికి తెలియజేయడమేమనగా మూడు మండలాలలో ఉన్న ఏ ఒక్క చిన్న సమస్య మీ దృష్టికి వచ్చిన వెంటనే మీరు స్పందించి ఆ సమస్యను పరిష్కరించే విధంగా చేయాలని మూడు మండలాల అధికారులకు తెలియజేశారు అలాగే వేసవికాలం రావడం తోప్రజలను దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్క గ్రామంలో నీటి సమస్యలు. రాకుండా చూసుకోవాలని తెలియజేశారు అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. మండల అధికారులు మాట్లాడుతూ మా దృష్టికి ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే మేము స్పందించి పరిష్కరించే విధంగా చేస్తామని తెలియజేశారు మూడు మండలాల నుంచి ఒక్క చిన్న నాయకులు కార్యకర్త వచ్చినా వారి సమస్యలు పరిష్కరించేలాగా చూస్తామని తెలియజేశారు పరిష్కారం కానీ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మూడు మండలాల అధికారులు గుంతకల్లు పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సామాజిక సేవలో కార్పొరేట్ సంస్థలు పాలుపంచుకోవడం అభినందనీయం : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** విద్యార్థి దశలో క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంచుతాయని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని పల్లేపల్లి గ్రామ హై స్కూల్ విద్యార్థులకు "రెసోనీ" అనే విద్యుత్ సంస్థ బహుకరించిన క్రికెట్ కిట్లను బుధవారం ఆయన పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... సామాజిక సేవలో కార్పొరేట్ సంస్థలు పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో కొత్తగా విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తున్న రేసోని అనే సంస్థ ప్రతినిధులు తనను కలిసినప్పుడు నియోజకవర్గానికి సహాయం చేయమని కోరమన్నారు. రాయదుర్గం, డి.హీరేహాల్, కనేకల్ మండలాల పరిధిలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. వాటిని పాఠశాలలకు అందజేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వేసవి సెలవుల్లో టీవీలు, సెల్ ఫోన్ జోలికి వెళ్లకుండా క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రీడా కిట్లు కేవలం వస్తువులు మాత్రమే కావవి, మీ ప్రతిభపై దాతలకు ఉన్న నమ్మకానికి చిహ్నాలన్నారు. రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్ ల్యాబ్ కూడా ఇవ్వాలని కోరామన్నారు. సమాజం పట్ల బాధ్యతతో దాతలు ముందుకు వచ్చి అందిస్తున్న సహకారాన్ని అత్యంత జాగ్రత్తగా విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఎన్ టి పి సి, జిందాల్ లాంటి పెద్ద సంస్థలు కూడా భవిష్యత్తులో ఈ ప్రాంతంలో సామాజిక బాధ్యత కింద ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని ఆయా సంస్థలను కోరామన్నారు. ప్రభుత్వంతో పాటు ఇలాంటి సంస్థల సహకారంతో ప్రజలకు మెరుగైన సదుపాయాలు పొందే అవకాశం లభిస్తుందన్నారు.

## ఉత్తమ విద్యార్థిని లకుమెరిట్ స్కాలష్ షిప్ అందజేత




**రాయదుర్గం,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** అనంతపురం లో అలెగ్జాండర్ హోటల్ నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయిలోనే అత్యుత్తమ మార్కులు సాధించి 15 మంది మా కళాశాల విద్యార్థినిలు,మలబార్ చారిటబుల్ ట్రస్ట్ మెరిట్ స్కాలర్షిప్ పొందిన మా కళాశాల విద్యార్థులు. వారిని అభినందిస్తూ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల రాయదుర్గం ప్రిన్సిపాల్ డి విజయభాస్కర్, డివిఈవో గురువయ్య శెట్టి, ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్, అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్ల పల్లవి ఒక్కొక్క విద్యార్థినికి 8000/- రూపాయలు మెరిట్ స్కాలర్షిప్ అందజేయడం జరిగింది. ప్రిన్సిపల్ డి విజయభాస్కర్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ ఎంతో ఉపయోగపడుతుందని భవిష్యత్తులో ఉన్నత చదువుల కోసం ఎంతో సహాయపడుతుందని దీనిని సద్వినియోగం చేసుకొని మంచి స్థానంలో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. మెరిట్ స్కాలర్షిప్ పొందిన విద్యార్థునిలు వై చందన, జి కవిత, జి మంజుల, ఆర్ భవాని, సి సౌమ్య, ఎస్ జ్యోతి, బి అర్చిత, ఎస్. తాంజిల, డి పావని, ఎం సోఫియా బి, ఎం జాహ్నవి, వి అర్షియా, సి సంధ్య, బి పల్లవి, పి కీర్తి. తదితర విద్యార్థిని లకు అందించారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదల పాలిట ఒక వరం : ప్రభుత్వ విప్ కాలవ



**రాయదుర్గం,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిటీ ఒక ఆపన్న హస్తమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో 36 మంది బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.9.91 లక్షల విలువైన చెక్కులను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరపున ఆర్థిక చేయూత అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారం ఎన్నో కుటుంబాలకు ఆపద సమయంలో ఆదుకొంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 22 నెలల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా 335 మందికి రూ.2.33 కోట్లు పంపిణీచేసే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పెద్ద మనసుతో ఈ పవిత్ర కార్యక్రమం ద్వారా వేలాది కుటుంబాలకు సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, కాదలూరు మోహన్ రెడ్డి,పాటిల్ సదాశివ, క్లస్టర్ ఇంఛార్జి ఆనంద్, రమేష్, బెన్నికల్లు రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పోలీస్ సిబ్బంది కి ఘనంగా సన్మానం



**తాడిమర్రి,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** తాడిమర్రి పోలీస్ స్టేషన్లో బాధ్యత నిర్వహిస్తున్న కానిస్టేబుల్స్ బదిలీ కావడంతో వారిని బుధవారం ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్లిన హెడ్ కానిస్టేబుల్స్ నాగరాజు, శివశంకర్,కానిస్టేబుల్స్ రమేష్ బాబు,అక్బర్ బాషా,నరసింహుడు, శ్రీనివాసులకు శ్యాలువ కప్పి పూలమాలవేసి వారి సేవలను తోటి కానిస్టేబుళ్లు కొనియాడారు, వారికి కేటాయించిన గ్రామాల్లో రాత్రింబవళ్లు ప్రభుత్వంఆదేశాలు మేరకు నడుచుకొని తమ విధి నిర్వహణలో తమ వంతు బాధ్యతను నిర్వహించారని ఎస్ఐ కృష్ణవేణి తెలిపారు,అలాగే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కానిస్టేబుల్ బాధ్యతలు నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## పోషణ పక్షోత్సవాలకు సిద్ధం కావాలి కలెక్టర్ పిలుపు




**పుట్టపర్తి,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** జిల్లాలో ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు నిర్వహించనున్న 8వ పోషణ పక్షోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాల ద్వారా తల్లి, శిశువుల ఆరోగ్యంపై విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు.తల్లి-పిల్లల ఆరోగ్యం, మెదడు అభివృద్ధి, జంక్ ఫుడ్ దుష్ప్రభావాలపై గ్రామస్థాయిలో చర్చలు నిర్వహించాలని ఆదేశించారు. 0--6 ఏళ్ల పిల్లలకు ఆటల ఆధారిత విద్య, భాషా అభివృద్ధి, సృజనాత్మక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పిల్లల్లో స్క్రీన్ టైమ్ తగ్గించి బహిరంగ ఆటలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.గర్భిణీల కోసం ఎ న్ సి శిబిరాలు, పోషకాహార వంటల ప్రదర్శనలు, పోషణ ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ పీడీ ప్రమీల ఆధ్వర్యంలో 'పంఖుడి' పోర్టల్ ద్వారా పోషణ మేళాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యశాఖ తరపున డీఎంహెచ్ఓ డాక్టర్ ఫైరోజా బేగం పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.

## ముదిగుబ్బ మండలంలో హౌసింగ్ పథకం లబ్ధిదారులకు కీలక సూచనలు చేసిన

- హౌసింగ్ ఏఈ సుదర్శన్ యాదవ్

- పత్రాలు సమర్పించని వారికి ఇళ్ల సాంక్షన్ రద్దు అయ్యే అవకాశం

**ముదిగుబ్బ,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలో ప్రధానమంత్రి యోజన హౌసింగ్ పథకం కింద నిర్వహించిన సర్వేలో ఎంపికైన లబ్ధిదారులకు అధికారులు కీలక సూచనలు జారీ చేశారు. సర్వేలో గుర్తించిన ప్రతి లబ్ధిదారులు రేపు సంబంధిత గ్రామ సచివాలయంలో ఇంజనీర్ అసిస్టెంట్ కి తమ వివరాలు సమర్పించాలని హౌసింగ్ ఏఈ సూచించారు. లబ్ధిదారులు భర్త-భార్య ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆదాయ ధృవీకరణ పత్రం, ఇంటి పట్టా (ఉండిన పక్షంలో) వంటి అవసరమైన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఈ పత్రాల ఆధారంగా హౌసింగ్ సాంక్షన్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, పత్రాలు సమర్పించని లబ్ధిదారులను అనర్హులుగా పరిగణించి, వారి ఇళ్ల సాంక్షన్ రద్దు చేసే అవకాశముందని అధికారులు హెచ్చరించారు. సచివాలయానికి వ్యక్తిగతంగా హాజరు కాలేని వారు తమ పత్రాలను వాట్సాప్ ద్వారా పంపించాలని సూచించారు. ప్రతి లబ్ధిదారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమకు కేటాయించబడే ఇల్లు పొందేందుకు అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## అనంతపురం రైల్వే స్టేషన్,బస్ స్టాండ్‌లలో త్రీటౌన్ ఉ ఈగల్ టీం ఆధ్వర్యంలో పోలీసు జాగిలంతో సర్ప్రైజ్ చెకింగ్‌లు

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాకై కట్టుదిట్టమైన చర్యలు-సీఐ రాజేంద్రనాథ్ యాదవ్






**అనంతపురం,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది.జిల్లా ఎస్పీ పి. జగదీష్ (ఐపిఎస్) ఆదేశాలతో ఇతర రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే రైళ్లు, బస్సులు మరియు పార్సిల్ సర్వీసులపై విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో ఎస్ ఐ నరసింహ, ఈగల్ సెల్ అనంతపురం ఎస్సై హనుమంతు ఆధ్వర్యంలో సిబ్బంది సమన్వయంతో తనిఖీలు నిర్వహించారు.నార్కోటిక్స్ డిటెక్షన్ జాగిలం "టైగర్" సహకారంతో తనిఖీలు మరింత సమర్థవంతంగా కొనసాగించారు. స్థానిక రైల్వే స్టేషన్,బస్ స్టాండ్ మరియు పార్సిల్ కార్యాలయాల్లో సర్ప్రైజ్ చెకింగ్‌లు చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుండి అనంతపురం మీదుగా వెళ్తున్న ప్రశాంతి, కర్నాటక ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణీకులకు ఇబ్బంది కల్గకుండా చెక్ చేశారు.ఈ తనిఖీలలో అనుమానాస్పద వ్యక్తులు, అనుమానాస్పద లగేజీ బ్యాగులు, తదితరాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలించారు. ప్రజలు కూడా గంజాయి, తదితర మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని... ఎవరైనా మాదక ద్రవ్యాల సంబంధిత సమాచారం గమనించిన పక్షంలో వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా అత్యవసర సేవల నెంబర్ 112 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్యాస్ సమస్యపై వెంటనే స్పందించిన తహసిల్దార్‌కు ప్రజల కృతజ్ఞతలు

- గ్యాస్ సరఫరా పునరుద్ధరణలో ఏజెన్సీ నిర్వాహకుల కీలక పాత్ర








**నల్లచెరువు,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** మండలంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న గ్యాస్ కొరత సమస్యపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్న వేళ, సమస్యను తమ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించిన మండల తహసిల్దార్ రవి నాయక్‌కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన తహసిల్దార్, సంబంధిత గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో తక్షణం సంప్రదించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అధికారుల జోక్యంతో నిలిచిపోయిన డోర్ డెలివరీ సేవలు మళ్లీ ప్రారంభమై, ఈరోజు నుంచే గ్రామాల్లో గ్యాస్ సరఫరా పునరుద్ధరించబడింది. దీంతో చాలా రోజులుగా ఎదురుచూస్తున్న వినియోగదారులకు ఉపశమనం కలిగింది. ముఖ్యంగా గృహిణులు ఈ చర్యను హర్షం వ్యక్తం చేస్తూ, తహసిల్దార్ తీసుకున్న చొరవను ప్రశంసించారు. ఈ సందర్భంగా మండల ప్రజల తరపున పలువురు నాయకులు, గ్రామస్థులు మాట్లాడుతూ --- ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి, పరిష్కార మార్గం చూపిన తహసిల్దార్ రవి నాయక్ సేవలను కొనియాడారు. ఇలాంటి స్పందనతో ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

**సమయోచిత చర్యలతో గ్యాస్ సరఫరా చేసిన ఏజెన్సీ నిర్వాహకులు**

అదేవిధంగా, సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే స్పందించి గ్యాస్ సిలిండర్ల సరఫరాను బొలెరో వాహనంలో రోజంతా పునరుద్ధరించడంలో సహకరించిన గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు కూడా ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమయానికి సరఫరా అందించడంతో గ్రామస్తులకు ఎంతో ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత అని, అదే విధంగా స్పందించిన తహసిల్దార్‌తో పాటు సహకరించిన గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు మండల ప్రజలందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా మదర్ మిల్క్ బ్యాంక్ వార్షికోత్సవం

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, సీఎస్ఆర్ ఫండ్స్ దాతలు

- పాలు దానం చేస్తున్న మాతృమూర్తులకు పాదాభివందనాలు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- కోట్లు విలువ చేసే వైద్యం కంటే తల్లిపాలు గొప్పవి.. ఎంపీ అంబికా






**అనంతపురం,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** ఎంతో మంది పిల్లల్ని కాపాడుతూ తల్లిపాలు దానం చేస్తున్న ప్రతి మాతృమూర్తికి పాదాభివందనం చేస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో అనంత మదర్ మిల్క్ బ్యాంక్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సిఎస్ఆర్ ఫండ్స్ దాతలు, సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ హేమలత, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు ఇతర వైద్యాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ముందుగా మదర్ మిల్క్ బ్యాంకును ఎమ్మెల్యే, ఎంపీ పరిశీలించారు. అక్కడ పాలు దానం చేస్తున్న మహిళలకు చేతులెత్తి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసిన ఏడాదిలోనే రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపినందుకు అక్కడ సిబ్బందిని, వైద్యుల్ని ప్రత్యేకంగా ఎమ్మెల్యే, ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం సిఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ఫండ్స్ తో ఈ మదర్ బ్యాంక్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఇది మూడవ మదర్ మిల్క్ అని చెప్పారు. ప్రారంభించిన ఏడాదిలోనే రికార్డు స్థాయిలో 480 లీటర్లు సేకరించడం మామూలు విషయం కాదన్నారు. అంతే కాకుండా 4వేల మంది పిల్లలకి అందించారన్నారు. ఎంతో మంది చిన్నారుల ప్రాణాలను కాపాడారన్నారు.దీని వలన పిల్లల మరణాలు కూడా తగ్గినట్లు ఎమ్మెల్యే చెప్పారు. నలుగురికి జన్మనిచ్చిన ఓ మహిళ 5వ కాన్పులో చనిపోయారన్నారు.ఆ బిడ్డ కేవలం 500 గ్రాములు ఉంటే ఆ చిన్నారికి ఈ మదర్ మిల్క్ బ్యాంకు ద్వారా పాలు ఇచ్చి కాపాడారన్నారు. ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు కూడా ఇక్కడి నుంచి తల్లిపాలు దానం చేస్తున్నట్లు చెప్పారు. ఇలా తల్లిపాలు దానం చేసే ప్రతి మహిళకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని ఇలాంటి అవకాశం రావడం వారికి కూడా పూర్వజన్మ సుకృతం అని అభిప్రాయపడ్డారు.మదర్ మిల్క్ బ్యాంక్ తరహాలోనే బ్లడ్ బ్యాంక్ ను కూడా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతామన్నారు.ఇక్కడ కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వాటిని మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తల్లిపాల కంటే శ్రేయస్కరం మరొకటి లేదన్నారు. కోట్లు విలువ చేసే మందుల కంటే తల్లిపాలే దివ్యౌషదం అని అభిప్రాయపడ్డారు.దివ్య ఔషదం లాంటి తల్లిపాల లోటును తీర్చేందుకు ఏడాది క్రితం ఈ మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అర్జాస్ పరిశ్రమ వారు 50 లక్షలు,ఇతర సిఎస్ఆర్ ఫండ్స్ తో పాటు తాను కూడా 10 లక్షలు ఇచ్చినట్లు గుర్తు చేశారు.రాష్ట్రంలో మూడవ మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటైన ఈ కేంద్రం తొలి ఏడాదిలోనే అగ్రస్థానంలో నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇక్కడ ఎంతోమంది మహిళలు మంచి మనసుతో పాలు దానం చేస్తున్నారన్నారు.ఒక మహిళ 35 లీటర్లు పాలించారంటే ఎంతమందికి ప్రాణం పోశారో ఒకసారి అర్థం చేసుకోవచ్చన్నారు.ఇదే స్ఫూర్తితో మరికొంతమంది మహిళలు పాలు దానం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా ఈ కేంద్రం గురించి పెద్ద ఎత్తున ప్రచారం జరగాలని మరికొంత మంది చిన్నారులకు ఈ పాలు అందాలని ఎంపీ ఆకాంక్షించారు.

## రైతులకు భూ హక్కుల భరోసా - పట్టాదారు పుస్తకాల అందజేత

- వంగంపల్లిలో రైతులకు పట్టాదారు పుస్తకాల పంపిణీలో పాల్గొన్న

- మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

- రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు






**కొత్తచెరువు,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** కొత్తచెరువు మండలం వంగంపల్లి గ్రామంలో రాజముద్ర కలిగిన పట్టాదారు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు. అనంతరం రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలను కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రైతులకు భూమిపై హక్కుల రక్షణ అత్యంత కీలకమని, పట్టాదారు పుస్తకాలు రైతులకు చట్టబద్ధమైన ఆధారంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భూ రికార్డులను పారదర్శకంగా నమోదు చేసి, రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు.ఈ పట్టాదారు పుస్తకాల ద్వారా రైతులు బ్యాంకుల నుండి రుణాలు పొందడం, పంట బీమా వంటి పథకాల లబ్ధి పొందడం సులభమవుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమి రికార్డుల పరిరక్షణకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులకు భూమిపై హక్కుల భద్రత అత్యంత ముఖ్యమని, రాజముద్ర పట్టాదారు పుస్తకాల ద్వారా భూ రికార్డులు స్పష్టతకు వస్తాయని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని, ఈ పుస్తకాలతో రైతులకు రుణాలు, పథకాల లబ్ధి పొందడం సులభమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మెంబర్ లక్ష్మీనారాయణ, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, టీచర్ నాగేంద్రప్రసాద్, కొత్తచెరువు మండలం కన్వీనర్ రామకృష్ణతో పాటు ఇతర నాయకులు, రైతులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పద్ధతి అమలు చేయాలి ఉమ్మడిజిల్లా కళ్యాణదుర్గం జోన్ సమావేశంలో ప్రసంగిస్తున్న ఏపిటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.పాతిరెడ్డి




**కళ్యాణదుర్గం,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం కరణం చికప్ప ఉన్నత పాఠశాలలో కళ్యాణదుర్గం ఉమ్మడి జోన్ పరిధిలోగల ఆరు మండలాల ఏపీటీఎఫ్ జోనల్ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి మాట్లాడుతూ, డీఎస్సీ 2003 ద్వారా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్స్ అమలు చేయాలని, కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాబడి రెండు సంవత్సరాల కాలం పూర్తి అయినా పీఆర్సీ కమిషనర్ను నియమించకుండా, ఇంతవరకు ఉన్న కమిషనర్ ని కూడా తొలగించి ఉద్యోగులను మోసం చేసిందని, కాబట్టి వెంటనే పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మికుల మరియు పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకుండా అలసత్వం ప్రదర్శిస్తుందని, ఏపీటీఎఫ్ ప్రభుత్వానికి పలు దపాలుగా విజ్ఞప్తులు చేసిన పరిష్కారం చూపకుండా, ముందుకు వెళుతున్నందున ఈనెల 18 వ తేదీన కలెక్టరేట్ ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, రాష్ట్ర జీవోల కమిటీ మెంబర్ గురురాజా, జిల్లా సబ్ కమిటీ సభ్యులు సింగనమల సూర్యనారాయణ, బి.రామాంజనేయులు, కె రవి, తుమాటి రమేష్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్లు జె.వెంకటేశులు, బి. పురుషోత్తం,కె. అనిల్ కుమార్ మండల బాధ్యులు తూమాటి శ్రీనివాసులు, కణం రామాంజనేయులు, జి.తమ్మన్న , మల్లికార్జున, సీనియర్ నాయకులు తిమ్మప్ప, బాలా రామ్మోహన్, శాలివాహన శర్మ, గోవర్ధన, గణేష్, గంగిరెడ్డి, చంద్రరాజు, వెంకటేశులు, గోపాల్ నాయక్, వెంకటేష్ నాయక్ మంజు, ఎర్రిస్వామి, రియాజ్ అహ్మద్, లక్ష్మీనారాయణ, చెలిమే గౌడ, జగదీష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బదిలీ పోలీసులకు సన్మానిస్తున్న తహసిల్దార్ ఎంపీడీవో,సిఐ,ఎస్ఐలు



**గాండ్లపెంట,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** గాండ్లపెంట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీలో బదిలీపై వివిధ పోలీస్ స్టేషన్లలకు వెళుతున్న తొమ్మిది మంది సిబ్బందిని తాసిల్దార్ బాబురావు ఎంపీడీవో రామకృష్ణ సిఐ నాగేంద్ర ఎస్ఐలు చెన్నయ్య సుమతీలు సన్మానించారు వారు అందించిన సేవలను గుర్తు చేశారు బదిలీ ప్రదేశాలలో సేవలు అందించి ఉన్నంత స్థాయికి చేరుకోవాలని సూచించారు రామయ్య .శ్రీనివాసులు మురళి .రవికుమార్. రెడ్డప్ప భాస్కర్ రాజు .బాలాజీ నాయక్ విజయ్ .అనూష లకు శాలవా పూలమాలలతో తస్కరించి మిఠాయిలు అందజేశారు గాండ్లపెంట పోలీస్ సిబ్బంది రామ్మోహన్. అల్లా బకష్ .శ్రీనివాసులు .సుధాకర్ రెడ్డి .సాబ్ ఫారుక్ తదిరులు పాల్గొన్నారు

## పామిడి ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేద్దాం : ఎమ్మెల్యే జయరాం



**పామిడి,ఏప్రిల్08.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన పామిడి పట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రి యందు సూపర్ ఇండెంటుగా పనిచేస్తున్న శివకార్తిక్ రెడ్డి పదోన్నతిపై కదిరి పట్టణంలోని ఆసుపత్రికి బదిలీపై వెళ్ళారు. ఆ స్థానానంలో డాక్టర్ మహేష్ కుమార్ ను జిల్లా అధికారులు నియమించగా సూపరుఇండెంట్ గా డాక్టర్ జి.మహేష్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా బుధవారం గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆలూరు లోని స్వగృహంనకు వైద్యాధికారి డాక్టర్ మహేష్ కుమార్, మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రధాన సభ్యులు టిడిపి నాయకుడైన లెనిన్ చిలకల రాజగోపాల్ ఎమ్మెల్యే జయరాంను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానం చేశారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి యొక్క సాధక బాధకాలు అభివృద్ధి గూర్చి క్లుప్తాగ వివరించడం జరిగినది. అందులకు ఎమ్మెల్యే జయరాం సానుకూలంగా స్పందించి నా యొక్క సహాయ సహకారములు ఎల్లవేళలా ఉంటాయని, ప్రజల ఆరోగ్యము, వారి సంక్షేమం,అభివృద్ధియే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు అందరూ కలిసికట్టుగా ముఖ్యమంత్రి ఆశయాలను నెరవేరుద్దాం నియోజకవర్గం విజయపథాకాన్ని ఎగురవేద్దామని, పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి ఏమి అవసరం ఏర్పడిన నెరవేర్చడమే కాకుండా మరింత అభివృద్ధికి కృషి చేస్తానని హామీతో కూడిన భరోసా ఇచ్చినట్లు ఆసుపత్రి అభివృద్ధి ప్రధాన సభ్యులు, టిడిపి నాయకుడైన లెనిన్ చిలకల రాజగోపాల్ ఒకపత్రికా ప్రకటనలో తెలిపారు.